


# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL | ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి | గురువారం 03-08-2023 | సంపుటి : 04 | సంచిక : 291 | పేజీలు : 8 | వెల : రూ 3-00

## 4,7 వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

### నాలుగో ,ఏడోవ వార్డ్ లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే గంగుల నాని





ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు 02 విభారె న్యూస్ :- ఆళ్లగడ్డ పట్టణంలోని 4,7 వ వార్డ్ లలో జగన్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో బుధవారం శాసనసభ్యులు గంగుల బిజేంద్రా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, నంద్యాల విజయ మిల్క్ డైరీ చైర్మన్ రెడ్డి తో కలిసి వార్డులోని ప్రజలకు సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ వార్డ్ యొక్క మౌలిక సదుపాయాల గురించి తెలుసుకుంటూ ముందుకు సాగుతున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ నాయబ్ రసూల్, నంద్యాల వైఎస్సార్సీపీ సీనియర్ నాయకుడు డాల్ మిల్ అమీర్ బాష, దాల్ మిల్ హాజీ గఫుర్, హాజీ గౌసేపిర్, ఖాజా పిర్, మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు, ఎంపీపీ గజ్జల రాఘవేంద్ర రెడ్డి, కౌన్సిలర్ సుధాకర్ రెడ్డి, సింగం.వెంకటేశ్వర రెడ్డి, ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ గోపవరం నరసింహా రెడ్డి, ఎలక్ట్రికల్ ఏఈ కంబగిరి, మున్సిపల్ ఏ ఈ, శానిటేషన్, వార్డ్ వాలంటీర్లు, గృహ సారథులు, కన్వీనర్లు, మరియు వైఎస్సార్సీపీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లోక్‌సభలో మళ్లీ గందరగోళం

### మణిపూర్, ఢిల్లీ ఆర్డినెన్స్‌లపై ఆందోళన సభను నేటికి వాయిదా వేసిన సభాధ్యక్షుడు సభ్యుల తీరుకు నిరసనగా సభకు స్పీకర్ ఓంబిర్లా గైర్హాజరు



న్యూఢిల్లీ,ఆగస్ట్2: పార్లమెంట్ ఉభయసభల్లో విపక్షాల ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి. అలాగే వాయిదాలు కూడా తప్పడం లేదు. వర్షాకాల సమావే శాల ప్రారంభం నుంచి మణిపూర్ హింసాత్మక ఘటనలపై పార్లమెం టులో చర్చ కోసం విపక్ష పార్టీలు పట్టుబట్టాయి. దాంతో ఎలాంటి తొలి వారం పూర్తిగా ఎలాంటి కార్యకలాపాలు లేకుండా ఉభయస భల్లో వాయిదాల పర్వం కొనసాగిం ది. ఇప్పుడు మణిపూర్ అంశానికి తోడు ఢిల్లీ అధికారుల నియంత్రణ బిల్లుకు వ్యతిరేకంగా విపక్ష ఎంపీలు ఆందోళనకు దిగుతున్నారు. బుధ వారం లోక్ సభ ప్రారంభం కాగానే మణిపూర్ అల్లర్లు, ఢిల్లీ అధికారుల నియంత్రణ బిల్లుకు వ్యతిరేకిస్తూ విపక్ష సభ్యులు ఆందోళనకు దిగారు. దాంతో సభలో గందరగోళ పరిస్థితులు నెలకొనడంతో స్పీకర్ లోక్‌సభను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు. మధ్యాహ్నం రెండు గంటలకు సభ తిరిగి ప్రారంభమైన తర్వాత కూడా సేమ్ సీన్ రిపీట్ అయ్యింది. దాంతో సభాపతి లోక్‌సభను రేపటికి వాయిదా వేశారు. అయితే లోక్ సభలో అధికార,ప్రతిపక్ష సభ్యులు వ్యవహరిస్తున్న తీరుపై సభాపతి ఓం బిర్లా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎడతెగకుండా సభా కార్యకలాపాలకు అంతరాయం కల్పిస్తుండటాన్ని తప్పుబట్టారు. సభా గౌరవానికి అనుగుణంగా సభ్యులు ప్రవర్తించే వరకు తాను సభకు హాజరుకాబోనని మంగళవారం హెచ్చరించారు. ఈ హెచ్చరికకు అనుగుణంగానే ఆయన బుధవారం సభాధ్యక్ష స్థానంలో కనిపించలేదు. మణిపూర్ సమస్యపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్వయంగా పార్లమెంటులో ప్రకటన చేయాలని ప్రతిపక్ష సభ్యులు అవిశ్రాంతంగా పట్టుబట్టారు. దీంతో లోక్ సభ గురువారానికి వాయిదా పడింది. లోక్ సభ కార్యకలాపాలను బుధవారం బీజేపీ ఎంపీ కిరీట్ సోలంకి నిర్వహించారు. సభ్యులు శాంతియుతంగా వ్యవహరించాలని కిరీట్ కోరినప్పటికీ ఫలితం లేకపోవడంతో ఆయన సభను వాయిదా వేశారు. దేశ రాజధాని ఢిల్లీ ప్రాంత ప్రభుత్వ సవరణ బిల్లు, 2023ను బుధవారం లోక్ సభ పరిశీలించి, ఆమోదించవలసి ఉంది. కానీ సభ వాయిదా పడటంతో అది సాధ్యం కాలేదు. పార్లమెంటు వర్షాకాల సమావేశాలు గత నెల 20న ప్రారంభమైనప్పటి నుంచి అధికార, ప్రతిపక్ష సభ్యులు పదే పదే అంతరాయం కలిగించడంపై స్పీకర్ ఓం బిర్లా అసంతృప్తిగా ఉన్నారనే విషయాన్ని అధికార, ప్రతిపక్ష సభ్యులకు అధికారులు తెలిపారు. ఇదిలావుండగా, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు లోక్ సభలో ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానంపై చర్చ ఈ నెల 8 నుంచి ప్రారంభమవుతుంది. 10వ తేదీన మోదీ సమాధానం చెబుతారు.

## సీసీఏఏ అర్హత సాధించిన వారికి ఉద్యోగాలు

### రైల్వేశాఖకు జనసేనాని పవన్ విజ్ఞప్తి

అమరావతి,ఆగస్ట్2: సీసీఏఏ అర్హత సాధించిన వారికి ఉద్యోగాలు కల్పించాలని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ డిమాండ్ చేశారు. వారి మానసిక వేదనను రైల్వే మంత్రిత్వ శాఖ మాట్లాడుతూ..సాంకేతిక కారణాలతో సానుకూలంగా స్పందించాలని.. రైల్వే సాంకేతిక విభాగంలో ఉద్యోగాల కోసం అన్ని అర్హతలు కలిగి, నిర్దేశిత పరీక్షల్లో ఉత్తీర్ణత కలిగిన యువతకు నియామకాలు ఇవ్వకుండా పెండింగ్‌లో ఉంచామని ప్రకటన ఇవ్వడం దురదృష్టకరమన్నారు.

# చదువుకు తగ్గ ఉద్యోగం

కర్నూలు, ఆగష్టు 2 విభారె న్యూస్ : నేను 1988లో ఎం.బి.బి.ఎస్..పాసై 1993లో ఎం ఎస్ జనరల్ సర్జరీ చేసిన తర్వాత ప్రాక్టీస్ చేసుకునేవాడిని.. ప్రభుత్వ ఉద్యోగం చేయాలి అని ఇంటర్వ్యూకి వెళితే 1995లో జాబ్ వచ్చింది.. ఆ కాలంలో చదువుతగ్గ ఉద్యోగం అంటే మేము జనరల్ సర్జరీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా చేరాలి.. కానీ అలా అసిస్టెంట్ ప్రొఫెసర్ డైరెక్ట్ గా చేరే అపాయింట్మెంట్ పద్ధతి అప్పుడు లేదు..ముందు ప్రైమరీ హెల్త్ సెంటర్ లో డాక్టర్ గా పని చేయాలి... కేవలము ఎంబిబిఎస్ డాక్టర్ చేసే పని.. అలా మనం సర్జరీని వదిలేసి ఎంబిబిఎస్ డాక్టర్ చేసే పని చేసుకుంటూ మూడు సంవత్సరాలు కంపల్సరీ రూరల్ సర్వీస్ చేయాలి.. పల్లెల్లో పని చేయాలి.. తరువాతనే మెడికల్ కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టు వచ్చేది...సరే మనం ప్రభుత్వ ఉద్యోగం చేయాలి కదా? అలా అయితే ప్రభుత్వం ఇచ్చిందే మనం చేయాలి.. మనం అడిగింది ప్రభుత్వం ఇవ్వదు.. అలా సమాధానపరచుకొని కోడుమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో చేరాను... తర్వాత ఐదు నెలలకు మన ప్రతిభను గుర్తించి ఒక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ పత్తికొండకు నన్ను ట్రాన్స్ఫర్ చేశారు.. గొడ్డు చాకరి.. 5 మంది డాక్టర్లకు గాను నేనొక్కడినే డాక్టర్..అది ఫ్రాక్షన్ ఏరియా అని ఎవరు చేరేవారు కాదు... ఇక్కడ ట్యూబెక్టమి ఆపరేషన్ లు చేయాల్సిన అవసరం ఉంది.. అక్కడ ఉన్న డాక్టర్లు వెళ్లిపోయారు అని నన్ను అక్కడికి ట్రాన్స్ఫర్ చేశారు...చాలామంది అక్కడికి వెళ్తావా వెళ్లొద్దు ఇక్కడే ఉండు అని అన్నారు ... కానీ ఆపరేషన్ చేసే అవకాశం ఉంటది మనకు టచ్ పోకుండా అని అక్కడికి ఫ్రాక్షన్ ఏరియా అయినా గాని పోయాను.. వెళ్లిన తర్వాత మొత్తం ఆరు మండలాలకు ట్యూబెక్టమీ ఆపరేషన్లు చేసే డాక్టర్ నేనే... తర్వాత మెల్లగా సిజేరియన్ ఆపరేషన్లు గర్భసంచి తీసే ఆపరేషన్లు వరిబీజము హెర్నియా ఇటువంటి ఆపరేషన్లన్నీ మొత్తం మత్తు డాక్టర్ లేకపోయినా నేనే ఇచ్చి చేసేవాడిని...అలాగా నెలకు 60 ట్యూబెక్టమీ లే కాకుండా,ఓ అయిదు పోస్టుమార్టం ఆపరేషన్లు కూడా ఉండేటివి.. అర్ధరాత్రిలు కూడా సిజేరియన్ చేసేవాణ్ణి.? ఒళ్ళు హూనమయ్యేది?. బతుకు జీవుడా అని అనిపించేది..అదే మెడికల్ కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా వచ్చి ఉంటే చాలా సుఖంగా ఉండేది అని రోజు అనుకునేవాన్ని...తర్వాత కొన్ని కారణాలవల్ల పై చదువు కోసం



రెండేళ్ల తర్వాత ఎంసీహెచ్ చేయడానికి గాంధి హాస్పిటల్ కి వెళ్లి గుండె ఊపిరితిత్తుల శాస్త్ర చికిత్స విభాగంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ అనగా ఎం సి హెచ్ చేసి తిరిగి 1999లో కర్నూలు మెడికల్ కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా వచ్చి చేరాను..అంటే నేనొక పల్లెటూరులో ప్రాథమిక డాక్టర్గా చేరి అంచలంచలుగా కృషిచేసి దక్కాల్సిన అసిస్టెంట్ ప్రొఫెసర్ పదవి దక్కించుకోవడానికి నాలుగేళ్ళ పట్టింది..చిన్నదైనా పెద్దదైన ప్రభుత్వ ఉద్యోగం ఇస్తాము అంటే మనం చేరాలి.. చేరిన తర్వాత మన ప్రతిభ నిరూపించుకోవాలి.. తర్వాత అవకాశము మనం అనుకున్న పోస్టు అదంతా కదే వస్తుంది...అవకాశాన్ని చేజారచుకోరాదు పోతే మరలా మరలా ప్రభుత్వ ఉద్యోగం దొరకడం కష్టం.. ఇప్పుడు అన్ని కాంట్రాక్టు ఉద్యోగాలే..పర్మనెంట్ ఉద్యోగాలు లేవు.. కాంట్రాక్టు ఉద్యోగంలో చేరితే తర్వాత పర్మినెంట్ అయ్యే అవకాశాలు చాలా ఉన్నాయి.. కంప్యూటర్ ఇంజనీర్ల పరిస్థితి, టీచర్ల పరిస్థితి, డాక్టర్ల పరిస్థితి, అందరిదీ అదే...డాక్టర్ చింతా ప్రభాకర్ రెడ్డి ఎం ఎస్ ఎం సి హెచ్గుండె మరియు ఊపిరితిత్తుల శస్త్రచికిత్స నిపుణులు, డిప్యూటీ సూపరింటెండెంట్,ప్రభుత్వ సర్వజన వైద్యశాల కర్నూలువైస్సార్ హెల్త్ యూనివర్సిటీ అకాడమిక్ సెనేట్, బోర్డ్ ఆఫ్ స్టడీస్ మరియు పారామెడికల్ బోర్డు మెంబర్..

# మోడీ పాలనలో మైనార్టీలకు రక్షణ లేదు

### .- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఎం సుధాకర్ బాబు.





కర్నూలు ఆగష్టు 02 విభారె న్యూస్. ప్రజాస్వామ్య దేశంలో నరేంద్ర మోడీ పాలనలో ముస్లిం మైనార్టీలకు రక్షణ లేదని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎం సుధాకర్ బాబు విమర్శించారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ ముస్లిం మైనార్టీ సెల్ చైర్మన్ మహమ్మద్ నూర్ అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశమునకు సుధాకర్ బాబు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. బిజెపి పాలిత రాష్ట్రం మణిపూర్ లో జరిగిన హింసకాండకు మోడీ అమిత్ షాలు వెంటనే రాజీనామా చేయాలని, బిజెపి అంటే బాబు జగన్ పవన్ అని మోడీని ఎదిరించే దమ్ము ఈ ముగ్గురికి లేదని మణిపూర్ హింసకాండను ప్రపంచ దేశాలు ప్రశ్నిస్తుంటే మన రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్ష నాయకులు నోరు మెదపడం లేదని ఎందుకు ప్రశ్నించడం లేదో రాష్ట్ర ప్రజలకు తెలుసని కేంద్రాన్ని ప్రశ్నిస్తే వీరి పాత కేసులు బయటపడతాయని భయపడుతున్నారని కనుక ముగ్గురు మోడీ భజనలో నిమగ్నమయ్యారని ప్రజా శ్రేయస్సు గాలికి వదిలేసారని, రాష్ట్రానికి నిధుల విషయంలో కానీ, పోలవరం విషయంలో కానీ,ప్రత్యేక హోదా విషయంలో గాని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ని అడిగే దమ్ము ధైర్యం జగన్మోహన్ రెడ్డికి లేదని వైసీపీకి ఓటు వేస్తే బిజెపికి వేసినట్టేనని వచ్చే ఎన్నికలలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సుధాకర్ బాబు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.అనంతరం కర్నూల్ నగర కాంగ్రెస్ అధ్యక్షులు జాన్ విల్సన్ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని కాపాడేది కాంగ్రెస్ పార్టీ ఒక్కటే అని భావితరాలు బాగుండాలంటే కాంగ్రెస్ పార్టీని దేశ ప్రజలు ఎన్నుకోవాలని కాంగ్రెస్ పార్టీకి కుల మతాలు ముఖ్యం కాదని ప్రజా సంక్షేమమే ముఖ్యమని తెలియజేశారు.అనంతరం జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ విభాగం జిల్లా అధ్యక్షులు మహమ్మద్ నూర్ మాట్లాడుతూనరేంద్ర మోడీ ప్రతి మీటింగ్ లో చెప్పేది ఒకటే అచ్చేదిన్ తొమ్మిది సంవత్సరాలు భారత ప్రజలు చూస్తున్నారు అచ్చేదిన్ అంటారు సబ్ కా సాత్ సబ్ కా వికాస్ అంటారు గాని ఏమీ లేదని మైనారిటీల పైన దళితుల పైన దాడులు జరుగుతున్నా మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నా అదేవిధంగా మణిపూర్ లో మహిళలను నగ్నంగా తిప్పి అత్యాచారం చేసినా మోడీ మాట్లాడటం లేదని వీటన్నిటినీ కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తుందని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని పదవులు ముఖ్యం కాదని కాంగ్రెస్ పార్టీ శ్రేయస్సు ముఖ్యమని పదవులు తీసుకుని బాధ్యతగా పనిచేయాలని అలాగే జిల్లాలో నగర కమిటీలను నియమించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షులు జాన్ విల్సన్ డిసిసి ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ గుప్త ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న కోడుమూరు నియోజకవర్గ ఇన్చార్జి దామోదరం రాధాకృష్ణ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్ సి బజారన్న జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ నూర్ సిటీ మైనార్టీషల్ అధ్యక్షుడు కాజా హుస్సేన్ డిసిసి కార్యదర్శి యజాస్ సహాయ కార్యదర్శి లాజరస్ మొదలగువారు పాల్గొన్నారు.

## పదేళ్లుగా జైలులోనే మగ్గుతున్న శ్రీను

### బెయిల్ ఇప్పించి విడుదల చేయాలని వేడుకోలు

#### జనసేన నాయకురాలు, న్యాయవాది రజనికి సోదరుడి వీడియో వేడుకోలు

అమరావతి,ఆగస్ట్2: పదేళ్లుగా జైలులో మగ్గుతున్న తన తమ్ముడు కోడికత్తి శ్రీనుకు బెయిల్ ఇప్పించాలని సోదరుడు సుబ్బరాజు వేడుకున్నారు. ఈ మేరకు జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి, న్యాయవాది రజనీకి కోడి కత్తి కేసు నిందితుడు శ్రీను సోదరుడు సుబ్బరాజు ఓ వీడియో పంపాడు. ఆ వీడియోలో శ్రీను తన తల్లి దీన పరిస్థితిని వివరించారు.

## కర్నూలు జిల్లాలో ఉన్న ఎస్సీ కార్పొరేషన్ కాంప్లెక్స్‌లోని షాపులు అర్హులైన నిరుద్యోగులకు కేటాయించాలని ఎస్సీ కార్పొరేషన్ అధికారులను కలిసిన జై భీమ్ ఎమ్మార్పీఎస్ నాయకులు



కర్నూలు, ఆగష్టు 2 విభారె న్యూస్ :జై భీమ్ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ . ప్రశాంత్ మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో ఉన్న ఎస్సీ కార్పొరేషన్ సంబంధించిన కాంప్లెక్సును వెంటనే మరమ్మత్తులు చేయించి, అర్హులైన వారికి షాపింగ్ కాంప్లెక్స్ లను కేటాయించాలని ,అలాగే బడుగు బలహీన వర్గాలైన నిరుద్యోగుల వ్యాపారం కోసం వారి అభివృద్ధి కోసం ఆర్థిక తోడ్పాటు కోసం ప్రభుత్వం చేయూతనివ్వాలని అలాగే నిరుద్యోగులకే కాంప్లెక్స్ లో అవకాశం ఇవ్వాలని అలాగే ఎస్సీ కార్పొరేషన్ కాంప్లెక్స్ లో సరైన వసతులు కల్పించి, అర్హులైన వారికే కేటాయించాలని ఎస్సీ కార్పొరేషన్ అధికారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఇందులో జై భీమ్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఎం . సత్యన, జైబీమ్ ఎమ్మార్పీఎస్ నాయకులు పి .దానమయ్య మరియు ఎస్ .తార్నాథ్ పాల్గొన్నారు.

# సంపాదకీయం

గురువారం 03-08-2023

## రాజకీయ అవినీతిని ఉపేక్షించాల్సిందేనా ?

దర్యాప్తు సంస్థలు నిక్కచ్చిగా వ్యవహరిస్తున్నాయా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. ఎందుకంటే ఇంతవరకు జరిపిన దర్యాప్తుల ఆధారంగా ఏ ఒక్కరికైనా శిక్ష పడిందా..నేరాలు రుజువయ్యాయా అన్నది కూడా ముఖ్యం. కేవలం బెరింపులకు, కేసులు పెట్టేందుకే అన్న ఆరోపణలు వస్తున్న వేళ వాటిని నివృత్తి చేయాల్సి ఉంది. నిజానికి రాజకీయ నేరాలు సర్వసాధారణం అయ్యాయి. అధికారంలోకి రావడం అంటేనే అవినీతికి ఆలవాలంగా మారింది. రాజకీయ అవినీతితో పాటు, ఇతరత్రా బడా వ్యాపారుల అవినీతిని ఎండ గట్టాల్సిందే. దర్యాప్తుచేసి శిక్ష విధించాల్సిందే. కానీ అలా జరుగుతుందా అన్నది అనుమానమే. ఎందుకంటే కంపెనీలు పెట్టి బ్యాంకులను ముంచినవారంతా రాజకీయాల్లో దర్జాగా పదవులు వెలగబెట్టిన వారే. అలాంటి వారు ఏమీ కాదన్న ధీమాలో ఉన్నారు. ఇలాంటి వారే ఇడి,సిబిఐ దాడులతో బెదిరిస్తున్నారని ఈ మధ్య తరచుగా మోడీపై విరుచుకు పడుతున్నారు. వీటిని అడ్డం పెట్టుకుని రాజకీయంగా దెబ్బతీయాలని చూస్తున్నారని మండిపడుతున్నారు. రాజకీయ కక్ష సాధింపులకు మాత్రమే కేంద్ర దర్యాప్తు సంస్థలు పనిచేస్తున్నాయని అంటున్నారు. అయినా మేం భయపడేది లేదని హెచ్చరిస్తున్నారు. నిజానికి దర్యాప్తు సంస్థలకు ఎందుకు భయపడాలి. తప్పు చేయనప్పుడు ఎందుకు బెదరాలి. మనదగ్గర కోర్టులు కూడా ప్రజలకు అండగా నిలుస్తున్నాయి. ఎక్కడో ఒక దగ్గర అవినీతి కార్యకలాపాలు లేకుండా నేతలు లేరు. అలాంటి వారు మాత్రమే భయపడాలి. కానీ అవినీతిలో కూరుకు పోయి ఆరోపణలు ఎదుర్కొంటున్న వారే దర్యాప్తు సంస్థలపై మండిపడుతున్నారు. మోడీని రాజకీయంగా ఎదుర్కోలేని వారు మాట్లాడుతున్న పిరికి మాటలుగా వీటిని పరిగణించాలి. రాజకీయంగా మోడీ తప్పులను ఎండగట్టాల్సిందే. వాటిని ఎండగట్టే ముందుకు తాము ఎంత నచ్చీలురవో ఆత్మపరిశీలనచేసుకోవాలి. గతంలో బెంగాల్ సిఎం ఒంటి కాలుతో లేచి మోడీని దుయ్యబడుతూ పోయారు. కానీ పార్థా ఛటర్జీ అక్రమంగా డబ్బులతో దొరికాక గమ్మున ఉన్నారు. బెంగాల్లో అవినీతిపై వస్తున్న ఆరోపణలపై సమాధానం చెప్పేందుకు మమత ఏనాడు సాహసించ లేదు. ఇలా బెంగాల్, మహారాష్ట్ర, ఢిల్లీ, ఎపి, తెలంగాణ వంటి రాష్ట్రాల్లో అవినీతి ఆరోపణలు పుంఖాను పుంఖాలుగా వస్తున్నాయి. స్థానిక ప్రజలు గళమెత్తినా పట్టింపు లేదు. ఏవరేం చేస్తారులే అన్న ధీమాలో అవినీతి నేతలు ఉన్నారు. వీరంతా ఇడి కేసులపై కేంద్రాన్ని నిలదీస్తున్నారు. మోడీని ప్రశ్నిస్తు న్నారు. మోడీని ప్రశ్నించే ముందు తమ రాజకీయ అవినీతిపై చర్చకు, విచారణకు సిద్ధం కావాలి. విపక్ష సిఎంలు, రాజకీయనేతలు ఇప్పుడు ప్రధానమంత్రి మోదీని శత్రువుగా ప్రకటించుకున్నారు. దేశ రాజకీయాల్లో ప్రస్తుతం నరేంద్ర మోదీని ఎదిరించి నిలబడగలిగిన నాయకుడు లేదా నాయకురాలు కనిపించడం లేదు. ఇండియా పేరుతో విపక్ష నేతలంతా కూటమి కట్టారు. వీరంతా తాము అవినీతికి వ్యతరిఏకమని చెప్పగలరా లేదా అన్న ప్రకటించాలి. అవినీతి రాజకీయాలను ప్రోత్సహించబోమని కూడా ప్రజలకు హామీ ఇవ్వాలి. ప్రధానికి వ్యతిరేకంగా కాలికి గజ్జె కట్టుకొని దేశవ్యాప్తంగా పర్యటించి ప్రతిపక్షాలను ఒకే వేదిక మీదకు తేవాలనుకున్న తెలంగాణ సిఎం కెసిఆర్ కూడా అనేక విధాలుగా అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఎన్నికల వరకు నరేంద్ర మోదీపై కాలు దువ్విన పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కూడా ఇప్పుడు ఇండియా కూటమిలో ప్రధాన నేతగా చేరారు. అవినీతిలో కూరుకు పోయిన లాలూ ప్రసాద్ యాదవ్ కూడా సవాల్ విసురుతున్నారు. ఇకపోతే తన మంత్రివర్గ సహచరుడిని హవాలా కుంభకోణంలో ఈడీ అధికారులు అరెస్టు చేసిన తర్వాత ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్‌ఆద్మీ పార్టీ అధినేత కేజీవ్రాల్ కూడా మౌనాన్ని ఆశ్రయించారు. దీనికి వీరు సమాధానం చెప్పడం లేదు. అవినీతికి వ్యతిరేకం అని ప్రకటించడం లేదు. అందుకే వీరంతా ఇడి, ఐటి, సిబిఐ దాడులను మాత్రం వ్యతిరేకిస్తారు. మరి వీరిని నిలదీయాల్సింది ఎవరు. అధికార పగ్గాలు చేపట్టగానే అవినీతి కార్యక్రమాలకు పెద్దపీట వేస్తున్నారు. లక్షల కోట్లు వెనకేసు కోవడం ఎలా అన్న ఆలోచనలో కార్యక్రమాలు చేస్తున్నారు. మరాఠా నాయకుడు శరద్ పవార్ కూడా ఈడీ విచారణను ఎదుర్కొంటున్నారు. కాంగ్రెస్ అగ్రనాయకత్వం సోనియా గాంధీ, రాహుల్ గాంధీ రోజుల తరబడి ఈడీ విచారణకు హాజరు కావాల్సి వచ్చింది. వీరంతా తప్పు చేయకపోతే కోర్టుల్లో సవాల్ చేయ వచ్చు. మోడీని నిలదీయవచ్చు. కానీ అలా చేయకుండా మొత్తంగా ఇడి,సిబిఐ దర్యాప్తులను వ్యతిరే కించడం కేవలం అవినీతిని కప్పుపుచ్చుకోవడానికే అని చెప్పక తప్పదు. ఇకపోతే తమకు వ్యతిరేకంగా ధిక్కార స్వరం వినిపించే నాయకులను ఎలా దారిలోకి తెచ్చుకోవాలో నరేంద్ర మోదీ,అమిత్ షాలకు తెలిసి నంతగా మరెవరికీ తెలియదంటే అతిశయోక్తి కాదేమో. అయితే వారు అనుకున్నంత మాత్రాన కేసులోబలం లేకుంటే..అవినీతి మరకలు అంటకుంటే వారు కూడా ఏమీ చేయలేరు. ఇప్పుడు మోడీకి వ్యతిరేకంగా తెలంగాణ సిఎం కెసిఆర్ కూడా గళమెత్తారు. విపక్షాలు అంతా కలసి మోడీపై పోరాడడం, ప్రత్యమ్నాయ రాజకీయ వేదిక ఏర్పాటుచేయాలనుకోవడం మంచిదే. కానీ అవినీతి విషయాల్లో స్పష్టత ఇవ్వాలి. అవినీతికి తలొగ్గేది లేదని చెప్పగలగాలి. తమపై కేసులకు విచారణకు సిద్ధం కావాలి. నరేంద్ర మోదీ ఆలోచనలు, విధానాలపై ఎవరికీ పెద్దగా ఆశలు లేవు. ఆయనను దేశోద్ధారకుడిగా ఎవరూ భ్రమించడం లేదు. అయితే గతంలో పాలించిన నేతలతో పోలిస్తే ఆయనే మేలన్న రీతిలో ప్రజలు ఉన్నారు. ప్రధాని మోదీ వ్యవస్థలను దుర్వినియోగం చేస్తున్నారని అనేవాళ్లు తాము అవినీతిలో కూరుకుపోలేదని చెప్పగలగాలి.

## 10 వ తేదీన జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం



నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 02 విభారె న్యూస్:- నంద్యాల జిల్లా విద్యాశాఖధికారి కె. సుధాకర్ రెడ్డి బుధవారం ఓ ప్రకటన లో మాట్లాడుతూ నంద్యాల జిల్లాలోని అన్ని యాజమాన్య (ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల్లో ఉప విద్యాశాఖాధికారులు, మండల విద్యాశాఖాధికారులు మరియు ప్రధానోపాధ్యాయులు నూలి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. నంద్యాల జిల్లాలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు 03-08-2023 నుండి 09-08-2023 వరకు ప్రతి రోజు జాతీయ నూలి పురుగుల నివారణ దినోత్సవం గురించి పాఠశాల అసెంబ్లీలో చర్చించాలని, పాఠశాల మేనేజ్ మెంట్ కమిటి మరియు తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశాలు నిర్వహించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాశాఖాధికారులు తమ పరిధిలో వున్న మెడికల్ ఆఫీసర్ ను సంప్రదించి 07-08-2023 తేది లోగా అలిబిందజోల మాత్రలు పొంది తేది.10-08-2023న విద్యార్ధులకు పంపిణీ చేయాలన్నారు. ఎవరైన విద్యార్థులు గైర్హాజరైతే తేది 17-08-2023న పంపిణి చేయాలని సంబంధిత మండల విద్యాశాఖాధికారులు నోడల్ అధికారులుగా వ్యవహరించి ఆ మండలంలోని అన్ని యాజమాన్యాల పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలతో సహా జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం విజయవంతం చేసే విధముగా కృషి చేయాలని ఈ విషయములో నంద్యాల జిల్లా ఉప విద్యాశాఖాధికారులు, మండలం విద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యాయులు సంబంధిత మెడికల్ సిబ్బందితో సమన్వయం చేసుకొని నంద్యాల జిల్లాలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నంద్యాల జిల్లా విద్యాశాఖధికారి, కె.సుధాకర్ రెడ్డి అన్నారు .

## పులిమద్ది గ్రామంలో వైఎస్సార్ సంపూర్ణ టేక్ హోమ్ పంపిణీ



నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 02 విభారె న్యూస్ :-నంద్యాల మండలం పులిమద్ది గ్రామంలో వైయస్సార్ సంపూర్ణ కార్యక్రమం బుధవారం అంగన్వాడి కేంద్రంలో గ్రామ సర్పంచ్ రఘురాం రెడ్డి ప్రారంభించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భవతులు బాలింతలు ప్రతిరోజు అంగన్వాడీ కేంద్రంలో భోజనానికి రావడం ఇబ్బందిగా ఉండటం వల్ల వారి ఇంటికే సరుకులు పంపిణీ చేస్తే బాగుంటుందన్న ఉద్దేశంతో సీఎం జగన్మోహన్ రెడ్డి గారు సంపూర్ణ టెక్ హోమ్ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు రాకుండానే గర్భిణీ స్త్రీలకు బాలింతలకు నెలకు ఒకసారి మూడు కేజీల బియ్యం కేజీ కందిపప్పు అర్థ కేజీ నూనె 25 గుడ్లు రెండు లీటర్ల పాలు వైయస్సార్ కిట్టుతో రకరకాల వస్తువులు ఇంటికే ఇవ్వాలని నిర్ణయించారు. ఒకటో తేదీ నుండి ఎనిమిదో తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలు తల్లి బిడ్డకు ఇవ్వాలని తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆర్గనైజర్ సుజాతమ్మ సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ ఇంజనీర్ హరిప్రసాద్ ఇంతియాజ్ గ్రామ ప్రజలు అంగన్వాడీ టీచర్ ఎం నిర్మలమ్మ గ్రామంలో ఉన్న బాలింతలు గర్భవతులు ఎల్లమ్మ మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బాలింతలకు, గర్భిణీలకు పౌష్టికాహార కిట్ల పంపిణీ

### కిట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే గంగుల నాని



ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు 02 విభారె న్యూస్ : పట్టణంలోనిసద్దాం కాలనీలో వైఎస్సార్ సంపూర్ణ పోషణలో భాగంగా బాలింతలకు,గర్భిణీ స్త్రీలకు పోషకాహార కిట్లను శాసన సభ్యులు గంగుల బ్రిజెంద్రా రెడ్డి పంపిణీ చేశారు. బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వైయస్సార్ సంపూర్ణ పోషణ కార్యక్రమంలో భాగంగా బాలింతలకు గర్భిణీ స్త్రీలకు పోషక పిల్లలతో కూడిన పోషకాహార కిచెన్ పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గతంలో ఏ ప్రభుత్వం చేని విధంగా కడుపులో ఉన్న పిల్లాడిని గురించి కూడా ఆలోచించి పౌష్టికాహారాన్ని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ పోషకాహారాన్ని గర్భిణీలు తప్పకుండా వాడాలని వారి కోసం ప్రభుత్వం మూడు కిలోల పౌష్టికాహారాన్ని పంపిణీ చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గజ్జల రాఘవేంద్రారెడ్డి, సద్దాం కాలనీ వైకాపా నాయకులు ఆజాద్, కౌన్సిలర్ షేక్ ముబీన్, మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు, సిడిపిఓ, సూపర్వైజర్లు, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ నరసింహారెడ్డి, వైకాపా నాయకులు సింగం వెంకటేశ్వర్ రెడ్డి, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధికమాసం సందర్భంగా మహాగౌరీ అమ్మవారికి 6వ రోజు కుంకుమార్చన.



కర్నూలు ఆగస్టు 02 విభారె న్యూస్.శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయం నందు అధికమాసం సందర్భంగా మహా గౌరీ అమ్మవారికి జరుపబడుతున్న కోటి కుంకుమార్చన లో భాగంగా 6వ రోజు ఉదయం గణపతి పూజ మండపారాధన, లలిత సహస్రనామ పారాయణ పూర్వక కుంకుమార్చన జరిగినది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ జరిగినది.

## ఆర్థిక శాఖ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి.



కర్నూలు ఆగష్టు 02 విభారె న్యూస్.రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిని బుధవారం రోజు తాడేపల్లి కార్యాలయంలో ఎమ్మిగనూరు ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మిగనూరు నియోజకవర్గ సమస్యలను విన్నవించి నియోజకవర్గ అభివృద్ధికి చేయూతనందించాలని ఆయన కోరారు.

## వైయస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు పంపిణీ చేసిన కన్వీనర్ రామోహన్ రెడ్డి సర్పంచ్ రామాంజనేయులు



పెద్దకడబూరు ఆగష్టు 02:ƞ ( విభారె న్యూస్)పెద్దకడబూరు లోని మండల పరిషత్ కార్యాలయం నందు ఐసీడీఎస్ సూపర్ వైజర్లు విజయకుమారి, వీరగోవిందమ్మ ఆధ్వర్యంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలలో భాగంగా గర్భిణులు, బాలింతలకు వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్లను ఎంపీపీ శ్రీవిద్య, వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ రామాంజనేయులు, ఎంపీడీఓ శ్రీనివాసరావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. పోషకాహారలోపాన్ని అధిగమించేందుకు అవసరమైన 10 రకాలైన వస్తువులను అందజేశారు

## నిరుపయోగంగా ఉన్న వస్తువులను ఆర్ ఆర్ ఆర్ సెంటర్ కు చేర్చండి

### సన్నల సాయిరాం రెడ్డి ఆర్ ఆర్ ఆర్ సెంటర్ నిర్వాహకులు



నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 02 విభారె న్యూస్ :-. మీ ఇంట్లో నిరుపయోగంగా ఉన్న టు వంటి వస్తువులను ఆర్ ఆర్ ఆర్ సెంటర్ కు పంపిస్తే ఇతరులకు ఉపయోగ పడుతుందని ఆర్ ఆర్ ఆర్ సెంటర్ నిర్వాహకులు సన్నల సాయిరాం రెడ్డి అన్నారు. బుధవారం నాడు రామసుబ్బయ్య గారి సహకారంతో హరినాథ్ బాబు ( డిప్యూటీ ఇంజనీర్ ఇరిగేషన్ డిపార్ట్మెంట్) 4000 రూపాయలు విలువ చేసే స్టాండ్ ను ఆర్ ఆర్ ఆర్ సెంటర్ కు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇంకా ఎవరి దగ్గరైనా మీకు నిరుపయోగంగా ఉన్నటువంటి పుస్తకాలను ,బట్టలను, సైకిళ్లను ఇంకా ఇతర ఎలక్ట్రానిక్స్ వస్తువులను మాకు అందజేసిన వాటిని ఉపయోగముండే వారికి చేర్చగలమని అన్నారు.

## రివ్యూలపై కాదు ప్రాజెక్టులపై దృష్టి పెట్టండి




ఎమ్మిగనూరు టౌన్ ఆగస్టు 2 విభారె న్యూస్:-మంత్రి అంబటి రాంబాబు సినిమా రివ్యూలపై కాదు ప్రాజెక్టుల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని జనసేన నాయకులు సూచించారు. బుధవారం స్థానిక జనసేన కార్యాలయంలో పార్టీ నాయకులు రవి ప్రకాష్ , కర్ణంరవి, రాహుల్ సాగర్లు మాట్లాడుతూ ఒక మంత్రి హోదాలో ఉండి ప్రజా సమస్యల పరిష్కారించాల్సింది పోయి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై వ్యక్తిగత విమర్శలు చేయడం ఆయన హోదాకు తగదన్నారు. తనకు కేటాయించిన శాఖ గురించి మీటింగులు పెట్టకుండా, సినిమాలపై రివ్యూలు పెట్టాలనుకుంటే మంత్రి పదవికి రాజీనామా చేసి మీటింగ్ పెట్టుకోవాలని కోరారు, తమ అధినేత పవన్ కళ్యాణ్ గురించి విమర్శలు చేస్తే సహించమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు షబ్బీర్, నవాజ్, వెంకీ తదితరులు పాల్గొన్నారు.


## పథకాలు సద్వినియోగం చేసుకోవాలి ఎర్రకోట జగన్

ఎమ్మిగనూరు టౌన్ ఆగస్టు 2 విభారె న్యూస్:-ప్రభుత్వం పేదలకు ఇస్తున్న ఎన్నో పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వైసీపీ సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి కోరారు. బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 25 వ వార్డులో ఇంటింటికి వెళ్లి పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేదలకు అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్నారని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి , మున్సిపల్ వైస్ చైర్మన్ నజీర్ అహ్మద్, కౌన్సిలర్లు, సచివాలయ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.



# మంగళగిరికి మకాం మార్చేసిన జనసేనాని

గుంటూరు, ఆగస్టు 2,ఏపీలో వచ్చే ఏడాదిలో ఎన్నికలు జరగనున్నాయి. నెలల వ్యవధి మాత్రమే ఉండటంతో ఆయా రాజకీయ పార్టీలు ఎన్నికల సమరానికి సై అంటున్నారు. ఇందులో భాగంగా జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పవన్ కల్యాణ్‌ను నాన్ లోకల్ అని విమర్శిస్తుంది. హైదరాబాద్‌లో ఉంటూ పార్ట్ టైం పొలిటీషియన్‌గా రాష్ట్రానికి వచ్చి వెళుంటారని విమర్శలు చేస్తున్నారు. అయితే ఈ విమర్శలకు చెక్ పెట్టాలని పవన్ కల్యాణ్ నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర ప్రజలకు అతి చేరువలో ఉండాలని నిర్ణయించుకున్నారు. ఇప్పటి వరకు హైదరాబాద్ నుంచి పార్టీ కార్యక్రమాలను పర్యవేక్షించిన పవన్ కల్యాణ్ ఇకపై మంగళగిరి నుచే నిర్వహించనున్నారు. అంతేకాదు పార్టీ కేంద్ర కార్యాలయాన్ని హైదరాబాద్ నుంచి మంగళగిరికి మార్చేశారు. కేంద్ర కార్యాలయం సిబ్బంది, ఫైల్స్, ఇతర విభాగాలు, కంప్యూటర్‌లు కూడా మంగళగిరికి ఇప్పటికే తరలించినట్లు తెలుస్తోంది.ఇదిలా ఉంటే మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయంలో పవన్ కల్యాణ్‌కు అనుగుణంగా ఇంటి నిర్మాణం జరిగిందని పార్టీ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఇక నుంచి మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయంలోనే పవన్ కల్యాణ్ ఉంటారని పార్టీ వర్గాలు చెప్తున్నాయి. . హైదరాబాద్ నుంచి మంగళగిరికి జనసేన ఆఫీస్ తరలించినట్లు ప్రచారం జరుగుతుంది. జనసేన కేంద్ర కార్యాలయం సిబ్బంది, ఇతర విభాగాలు, ఫైళ్లు, కంప్యూటర్లు మంగళగిరికి తరలించారనే వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. ఇకపై షూటింగ్‌లు ఉంటేనే పవన్ కల్యాణ్ హైదరాబాద్ వెళ్లనున్నారని పార్టీ వర్గాల నుంచి సమాచారం అందుతుంది. మంగళగిరి పార్టీ ఆఫీస్‌లో పవన్ కల్యాణ్‌కు అనుగుణంగా ఇంటి నిర్మాణం జరగబోతుంది అని ప్రచారం జరుగుతుంది. భవిష్యత్‌లో పవన్ కల్యాణ్ చేయబోయే సినిమాల గురించి చర్చించాలంటే మంగళగిరికి రావాల్సిందేనని తెలుస్తోంది. సోమ, మంగళవారాల్లో పార్టీ సంస్థాగత వ్యవహారాలు, మూడో విడత వారాహి యాత్రపై పార్టీ నేతలతో చర్చించారు. తూర్పు, పశ్చిమ గోదావరి, ఇతర జిల్లాల నేతలను పవన్



మంగళగిరికి పిలిపించి పవన్ కల్యాణ్ మాట్లాడిన సంగతి తెలిసిందే. పార్టీ వివిధ విభాగాల కమిటీలు, సంస్థాగత వ్యవహారాలపై పవన్ కల్యాణ్ చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. భవిష్యత్‌లో పవన్ కల్యాణ్ సినిమా షూటింగ్‌లు ఉంటేనే హైదరాబాద్ వెళ్తారని తెలుస్తోంది.జనసేన అధినేత పవన్ కల్యాణ్ భవిష్యత్ ప్రాజెక్టుల గురించి చర్చించేందుకు సినీ ప్రముఖులు సైతం మంగళగిరికి వస్తారని పార్టీ వర్గాల నుంచి సమాచారం అందుతుంది. ఇదివరకే దర్శకుడు హరీశ్ శంకర్, నిర్మాతలు బీవీఎస్ఎన్ ప్రసాద్, డీవీవీ దానయ్యలతో పాటు పలువురు మంగళగిరి వచ్చి జనసేన కార్యాలయంతోపాటు పక్కనే ఉన్న ఇంటిని కూడా సందర్శించారు. ఆ సమయంలో పవన్ కల్యాణ్ సినిమాలు, రాజకీయంపై చర్చించారు. పవన్ కల్యాణ్ వారాహి విజయ యాత్ర చేపట్టిన నేపథ్యంలో అందులో బిజీబిజీగా ఉంటారు. కాబట్టి విజయవాడ, గుంటూరు పరిసర ప్రాంతాల్లో షూటింగులు చేపట్టాలని దర్శక, నిర్మాతలు నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా దర్శకనిర్మాతలు కొన్ని లొకేషన్లను కూడా పరిశీలించారు. సినిమా షూటింగ్‌లపై దర్శకుడు హరీశ్ శంకర్ మాట్లాడుతూ...మంగళగిరి ప్రాంతం షూటింగులకు అనుకూలంగా ఉందని.. పవన్ కల్యాణ్ ఇకపై మంగళగిరిలోనే ఉండబోతున్నారని చెప్పుకొచ్చారు. పవన్ కల్యాణ్ సినిమా షూటింగులే కాకుండా.. ఇతర సినిమాల షూటింగులను కూడా ఇక్కడ నిర్వహించేలా ప్లాన్ చేసుకుంటున్నామని తెలిపారు. ఇప్పటికే రాజమండ్రి, వైజాగ్ వంటి ప్రాంతాల్లో సినిమా షూటింగులు జరుగుతున్నాయని.. ఇకపై బెజవాడ, మంగళగిరి ప్రాంతాల్లోనూ షూటింగులు తీసే అంశంపై దర్శక, నిర్మాతలతో మాట్లాడినట్లు చెప్పుకొచ్చారు. త్వరలోనే విజయవాడ పరిసర ప్రాంతాల్లో షూటింగులు జరగబోతున్నాయన్నారు. మరోవైపు నిర్మాత డీవీవీ దానయ్య మాట్లాడుతూ... ఏపీలోని మంగళగిరి, బెజవాడ ప్రాంతాల్లో రెగ్యులర్‌గా షూటింగ్ నిర్వహించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.తెలంగాణ రాష్ట్రలో కూడా జనసేన పార్టీ ఉంది. జనసేన పార్టీకి బలమైన కార్యకర్తలు సైతం ఉన్నారు. మరి తెలంగాణకు రాష్ట్ర కార్యాలయం ఎక్కడ అనేది ప్రశ్నార్థకంగా మారింది. అంటే తెలుగుదేశం పార్టీ మాదిరిగా మంగళగిరినే రెండు రాష్ట్రాలకు కేంద్ర కార్యాలయంగా మారబోతుందా అనేది చర్చకు దారి తీసింది. ఇప్పటికే తెలంగాణ టీడీపీ నేతలు పొలిట్ బ్యూరో సమావేశాలకు మంగళగిరి వెళున్న పరిస్థితి తెలిసిందే. అలాగే తెలంగాణ జనసేన నేతలు సైతం మంగళగిరికి వెళ్లాల్సిందేనా అన్న ఆందోళన కలుగుతుంది. కేంద్ర కార్యాలయం ఏపీకి తరలిపోతే తెలంగాణలోని జనసేన నాయకుల్లో సందేహం నెలకొనే అవకాశాలు లేకపోలేదు. తమ రాజకీయ భవిష్యత్ పై ఆందోళనతో ఇతర పార్టీలలోకి జంప్ అయినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. టీడీపీకి కనీసం ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ అయినా ఉంది మరి జనసేనకు అలాంటివి ఏమీ లేదనే గుసగుసలు వినిపిస్తున్నాయి. వైసీపీ లోటస్ పాండ్‌నుంచి తాడేపల్లికి కేంద్ర కార్యకలాపాలను మార్చిన అనంతరం తెలంగాణలో దుకాణం సర్దేసింది. ఇక టీడీపీ సైతం మంగళగిరికి కేంద్ర కార్యాలయాన్ని మార్చేసిన అనంతరం తెలంగాణలో ఆ పార్టీ ఉనికి ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పుడు అదే తోవలో జనసేన పయనిస్తుందా అన్న సందేహం నెలకొంది.

## పాఠశాల కోసం..

### గిరిజన విద్యార్థుల ఘోష

విశాఖపట్టణం, ఆగస్టు 2, కేవలం చదువు ఒక్కటే జీవితాల్ని మార్చగలదన్న వాస్తవం అందరికీ తెలుసు. 75 సంవత్సరాల స్వాతంత్ర్యం తర్వాత చదువుకోవడానికి ఒక గ్రామం ఇంకా అడుక్కోవాల్సి రావడం అంటే పరిస్థితులు ఇంకా ఎలా ఉన్నాయెూ అద్దం పడుతోంది. సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా కలెక్టర్?ను ఓ గిరిజన గ్రామ విద్యార్థులు వేడుకుంటున్న తీరు కలిచివేస్తోంది. వివరాల్లోకి వెళ్తే అది కనీస మౌలిక వసతులు లేని రోలుగుంట మండలం లోని లోసింగి గ్రామం. 250 మంది ఆదివాసీ గిరిజనులు ఆ గ్రామం లో జీవనం సాగిస్తున్నారు. గ్రామం మొత్తంలో 40 మంది వరకు విద్యార్థులు వివిధ తరగతులు చదువుతున్నారు. కానీ ఆ గ్రామంలో చదువుకోవడానికి పాఠశాల లేదు. వేరే స్కూల్?కి వెళ్లాలంటే రోజూ 8 కిలోమీటర్లు దూరం వెళ్లాల్సి ఉంది. తమ గ్రామంలో పాఠశాలను ఏర్పాటు చేసి అందులో ఒక టీచర్‌ను నియమించాలని మూడేళ్లుగా వాళ్ళు ఎక్కని ఆఫీస్ లేదు, మొుక్కని అధికారి లేరు. అయినా ఎవరూ పట్టించుకోలేదు. గతంలో కూడా కలెక్టర్?కు, తమ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అయిన కరణం ధర్మశ్రీ?కి కూడా పలుమార్లు విజ్ఞప్తి చేసినా ఎలాంటి స్పందన రాలేదు.లోసంగి గ్రామంలో బడికి వెళ్ళే వయసున్న పిల్లలంతా చదువుకు దూరమవుతున్నారు. తరగతులు నిర్వహించేందుకు తాత్కాలికంగా మేమే ఒక స్థావరాన్ని ఏర్పాటు చేస్తామని, పాఠాలు చెప్పేందుకు ఒక ఉపాధ్యాయుడ్ని నియమించాలని అంటూ గిరిజనులు పెద్ద సంఖ్యలో వచ్చి అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవిసుభాష్ పఠాన్ శెట్టికి స్పందనలో విజ్ఞప్తి చేశారు. అర్ల పంచాయతీ శివారు లోసంగి, పితూరు గెడ్డ, పెదగరువు, నీలికుంట గిరిజన గ్రామాల్లో 40 మంది బడికి వెళ్ళే వయసున్న పిల్లలు ఉన్నారని.. వీరంతా ప్రాథమిక విద్యకు దూరమవుతున్నారని 'జగనన్నకు చెబుదాం' అనే కార్యక్రమంలో గతంలోనే స్థానిక ఎమ్మెల్యే ధర్మశ్రీ దృష్టికి తీసుకెళ్లినా ఆయన స్పందించలేదని తెలియజేశారు. కనీసం మీరైనా ఓ ఉపాధ్యాయుడ్ని నియమించి మాకు విద్యాబుద్ధులు నేర్పించాలనీ వేడుకున్నారు. దీనికి సానుకూలంగా స్పందించిన కలెక్టర్ రవి వీలైనంత త్వరలో టీచర్?ను నియమిస్తామని హామీ ఇచ్చారు. ఆ మేరకు విద్యాశాఖకు కూడా నివేదిక ఇవ్వాలని కోరారు కలెక్టర్ రవి సుభాష్ పఠాన్ శెట్టి.

## 22 శాతం లోపు వర్షపాతం



విజయవాడ, ఆగస్టు 2, జులై చివరి వారంలో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురవడంతో రాష్ట్రవ్యాప్తంగా వర్షపాతం లోటు ఏర్పడింది. నైరుతి రుతుపవనాల సీజన్‌లో మొదటి రెండు నెలల్లో అంటే జూన్, జూలైలో వర్షపాతం 210. 7 మిల్లీ మీటర్లకు చేరుకుంది. ఇది సాధారణం (225.2 మిల్లీ మీటర్లు) కంటే 6 శాతం తక్కువ. రాష్ట్రంలోని మొత్తం 26 జిల్లాల్లో మూడు కోస్తా జిల్లాలు, రాయలసీమ ప్రాంతంలోని నాలుగు జిల్లాలు వర్షాభావ పరిస్థితులతో ఇప్పటికీ ఎండిపోయాయి. తిరుపతి జిల్లాలో 44 శాతం, అన్నమయ్య జిల్లాలో 29 శాతం, నెల్లూరు, వైఎస్ఆర్ కడప జిల్లాల్లో 26 శాతం, ప్రకాశం జిల్లాలో 21 శాతం, పల్నాడు జిల్లాలో 20 శాతం లోటు వర్షపాతం నమోదైంది. రాష్ట్రంలోని రాయలసీమ ప్రాంతంలో 14 శాతం (140.6 మి.మీ సాధారణం కంటే 164.4 మి.మీ) లోటు నమోదు కాగా, రాష్ట్రంలోని కోస్తా ప్రాంతంలో ఒక శాతం అధిక వర్షపాతం (268.1 సాధారణానికి వ్యతిరేకంగా 271.2 మి.మీ) నమోదైంది. రాయలసీమ, ఉత్తర కోస్తా ఆంధ్ర ప్రదేశ్‌లోని అనేక ప్రాంతాల్లో రైతులు రుతుపవన వర్షాలపైనే ఆధార పడుతున్నారు. ఆంధ్ర ప్రదేశ్‌లో వర్షపాతం లోటు 22 శాతం (జులై 24న) నుంచి జూలై 31 నాటికి 6 శాతానికి తగ్గింది. జూన్ చివరి నాటికి మొత్తం ఆంధ్ర ప్రదేశ్‌లో 59.2 మిల్లీ మీటర్ల సగటు వర్షపాతం నమోదైంది. ఇది సాధారణ వర్షపాతం 94.1 మి.మీ కంటే 37 శాతం తక్కువగా ఉందని అమరావతి వాతావరణ శాఖ చీఫ్ స్టెల్లా ఎస్ తెలిపారు. జులైలో సాధారణం నుంచి సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదవుతుందని వాతావరణ శాఖ ముందుగానే అంచనా వేసింది. దీర్ఘకాల సగటులో 94 నుంచి 106 శాతం వరకు ఉంటుంది. ఆంధ్రప్రదేశ్‌లో జులై 2023లో సాధారణ వర్షపాతం 131.1 మిల్లీ మీటర్లకు (దాదాపు 16 శాతం సాధారణ వర్షపాతం కంటే) వ్యతిరేకంగా 151.5 మిమీ వర్షపాతం నమోదైంది. జులై 23 , జూలై 27 మధ్య రాష్ట్రంలోని చాలా ప్రాంతాలలో భారీ వర్షపాతం నమోదైంది. ఫలితంగా చాలా జిల్లాల్లో వర్షపాతం లోపం తగ్గిందని ఆమె తెలిపారు.జులై చివరి నాటికి (నైరుతి రుతుపవనాల మొదటి సగం), కృష్ణా జిల్లాలో 67 శాతం అధిక వర్షపాతం నమోదైంది. అంటే 314.3 మిల్లీ మీటర్ల సాధారణానికి వ్యతిరేకంగా 524.4 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు అయింది. తర్వాత విశాఖపట్నంలో 42 శాతం అధికంగా అంటే 246.2 మిల్లీ మీటర్లకు వ్యతిరేకంగా 348.0 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. ఏఎస్ఆర్ జిల్లాలో 32 శాతం, గుంటూరు జిల్లాలో 30 శాతం, విజయనగరం జిల్లాలో 24 శాతం అధికంగా నమోదైంది.మరోవైపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతా భారీ నుంచి అతిభారీ వర్షాలు తగ్గుముఖం పట్టినట్టేనని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. నేడు, రేపు తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు ఒకటి రెండు చోట్ల కురిసే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. అలాగే బలమైన గాలులు గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో వీచే ఛాన్స్ ఉందని వాతావరణ అధికారులు అన్నారు. దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్ లోనూ నేడు, రేపు అక్కడక్కడ తేలికపాటి చినుకులు ఒకటి లేదా రెండు చోట్ల పడే అవకాశం ఉందని అంచనా వేశారు. బలమైన గాలులు గంటకు 30 - 40 కిలోమీటర్ల వీచే అవకాశం ఉందని అంచనా వేశారు. రాయలసీమలో రేపు, ఎల్లుండి తేలికపాటి వర్షాలు ఒకటి రెండు ప్రాంతాల్లో పడే అవకాశం ఉందని వివరించారు. 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో బలమైన గాలులు పలు చోట్ల వీచే అవకాశం ఉందని వెల్లడించారు.

## అటు కరువు...ఇటు యాత్రలు

కర్నూలు, ఆగస్టు 2,ఏపీ మాజీ సీఎం చంద్రబాబు చేపట్టిన ప్రాజెక్ట్ ల యాత్రకు కౌంటర్ ఇచ్చేందుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్లాన్ చేసింది. ఇందుకు సంబంధించిన పూర్తి షెడ్యూల్ ను పార్టీ నాయకత్వం ఖరారు చేసేందుకు చర్యలు చేపట్టింది.రాష్ట్రంలో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల పరిస్థితులపై ప్రతిపక్ష నేత హోదాలో టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు టూర్ ప్లాన్ చేశారు. దాదాపుగా వారం రోజులు పాటు ఆయా ప్రాజెక్ట్ లను సందర్శించేందుకు గాను ఇప్పటికే కర్నూలు జిల్లాకు చంద్రబాబు చేరుకున్నారు. ఇప్పటికే ప్రాజెక్ట్ ల తీరు పై చంద్రబాబు మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. సాగునీటి రంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్న జగన్ సర్కార్ తీరు పై విమర్శలు గుప్పించారు. కనీసం ప్రాజెక్ట్ లకు గ్రీజు కూడపెట్టం లేదని ఎద్దేవా చేశారు. వరుసగా ప్రాజెక్ట్ లను సందర్శించి అక్కడ పరిస్థితులపై ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగతామని చంద్రబాబు సర్కార్ అల్టిమేటం జారీ చేశారు.చంద్రబాబు రాష్ట్రంలోని సాగు నీటి ప్రాజెక్ట్ లపై ప్రభుత్వ తీరు పై విమర్శలు వ్యక్తం చేస్తూ సీఎం జగన్ అసమర్ధత అంటూ ఆరోపణలు చేస్తున్నారు. దీనిపై వైసీపీ నేతలు కూడా పోటా పోటీగా కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్లాన్ చేస్తున్నారు. చంద్రబాబు హయాంలో జరిగిన ప్రాజెక్ట్ ల అవినీతి పై కూడ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వాస్తవాలను కూడ వెల్లడించాలని పార్టీ శ్రేణులు భావిస్తున్నారు. ఒక్కో ప్రాజెక్ట్ వద్దకు వైసీపీ నాయకులు వెళ్ళి అక్కడ పరిస్దితులను ప్రజలకు అర్దం అయ్యే విధంగా కార్యచరణ చేపడుతున్నారు. అంతే కాదు ప్రాజెక్ట్ వద్ద వాస్తవ పరిస్దితులు, సాగునీరు, ఆయకట్టు త్రాగునీటి అంశాల ను కూడ కూలంకుషంగా ప్రజలకు వివరించి ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు చంద్రబాబు చేస్తున్న చర్యలను తిప్పికొడతాం అంటున్నారు. ఈ మేరకు పార్టీ నాయకులకు వైసీపీ కేంద్ర కార్యాలయం నుంచి ఆదేశాలు అందినట్లు తెలుస్తోంది.చంద్రబాబు పాలన అంటేనే కరువు అనే విషయం పై భారీగా ప్రచారం చేయాలని వైసీపీ నిర్ణయించింది. చంద్రబాబు పాలనలో వానలు లేక, ప్రాజెక్ట్ అన్ని ఎండిపోయిన దుస్థితిపై ఫోటో ప్రదర్శనలు ఇవ్వాలని, ఇప్పుడు వైఎస్ జగన్ పాలనలో సాగునీటి ప్రాజెక్ట్ లన్నీ నిండు కుండలా మారిన విషయాలపై ప్రచారం చేయాలని పార్టీ నాయకులు ప్రయత్నిస్తున్నారు. రైతు భరోసా ద్వార రైతులను ఆదుకుంటున్న తీరు రైతుల్లో వ్యక్తం అవుతున్న సంతోషం, వాస్తవ అంశాలను వివరించేందుకు అవసరం అయిన రూట్ మ్యాప్ ను వైసీపీ రెడీ చేస్తోంది. చంద్రబాబు హయాంలో గ్రామాల్లో నెలకొన్న కరువు పరిస్దితులు ఇక్కడ కీలకంగా ప్రస్తావించాలని వైసీపీ నాయకులు ప్రయత్నిస్తున్నారు. ఇందు కోసం అవసరం అయితే సోషల్ మీడియా లో భారీగా ప్రచారాలు చేసుకోవటం పై కూడ పార్టీ శ్రేణులకు నాయకులు కార్యచరణను విడుదల చేశారు.

## చివరి దశకు చేరిన అంబేద్కర్ విగ్రహం పనులు

విజయవాడ, ఆగస్టు 2, విజయవాడలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహ నిర్మాణం జరుగుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఇందుకు సంబంధించిన పనులు ముందుకు సాగుతున్నాయి. బెజవాడ సిటీకి వచ్చిన ప్రతి ఒక్కరు అంబేద్కర్ విగ్రహం గురించి మాట్లాడుకునేలా శరవేగంగా 125 అడుగుల అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. బందర్ రోడ్ ఖచిఅ గ్రౌండ్?లో ఏర్పాటు చేస్తున్న ఈ విగ్రహం అత్యంత సుందరంగా బెజవాడ సిటీ వాసులు గర్వించేలా సిద్ధం అవుతుంది. ప్రపంచ పర్యాటకులను ఆకర్షించేలా మరిన్ని హంగులతో సిద్ధం అవుతున్న ఈ స్మృతివనం నిర్మాణం గురించి అందరు తెలుసుకోవాల్సిందే.ఇక్కడ ఒక్క అంబేద్కర్ విగ్రహం మాత్రమే కాదు. ఆయన జీవిత విశేషాలు ,వారి జీవితంలో జరిగిన సంఘటనలు ప్రదర్శించేందుకు ఏసీ థియేటర్ ,చక్కటి మ్యూజియం ,గ్రంథాలయం ,విగ్రహం చుట్టూ నీటి కొలను అందులో అదిరిపోయే లైటింగ్?తో త్వరలోనే విజయవాడ నగరం గొప్ప పర్యాటక ప్రదేశంగా మారబోతుంది.దాదాపు 400 కోట్ల ఖర్చుతో ఈ విగ్రహ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఇప్పటికే పనులు 90 శాతం పూర్తయ్యాయి. వందలాది కార్మికులు పగలనక రాత్రనక కష్టపడుతూనే ఉన్నారు. అతి త్వరలోనే ఇది అందరికి అంబాటులోకి రానుంది. విజయవాడలో ఉన్న ముఖ్యమైన ప్రదేశాల్లో, పర్యాటక ప్రదేశాల్లో టాప్ గా నిలవనున్న ఈ పార్క్ మైన్ రోడ్ పై వెళ్తున్న వారికి సుందరంగా కనిపిస్తుంది. ఇదిలా ఉండగా అంబేద్కర్ విగ్రహాలు దేశంలోని ప్రతి పల్లెలో కనిపిస్తాయి. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం కూడా హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ వద్ద 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు త్వరలోనే ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఈ విగ్రహాన్ని ఆవిష్కరణ చేయనున్నారు. దీంతో ఆంధ్ర ప్రజలు ఎప్పుడెప్పుడు అంబేద్కర్ విగ్రహాన్ని ప్రారంభిస్తారా అని ఎదురు చూస్తున్నారు. అయితే ఇది పర్యాటక ప్రదేశంగా మారుతుందని అధికారులు చెప్పడంతో ఈ ప్రాంతంలోని వ్యాపారాలు చేసుకునేవారికి కూడా ప్రయోజనకరంగా మారనుంది. అయితే ఈ అంబేద్క విగ్రహాన్ని ఎప్పుడు ప్రారంభిస్తారో తెలియాలంచే ఇంకొన్ని రోజులు ఎదురుచూడాల్సిందే.

## ఏపీ బీజేపీలో కొత్త రక్తం


విజయవాడ, ఆగస్టు 2, భారతీయ జనతాపార్టీ అధ్యక్షురాలు పురంధేశ్వరి భాధ్యతలు చేపట్టిన నాటి నుంచి దూకుడుగా ముందుకెళ్తున్నారు. రాష్ట్రంలో పార్టీ బలోపేతం చేయడమే లక్ష్యంగా కీలక నిర్నయాలు తీసుకుంటున్నారు. బాధ్యతలు తీసుకున్న మొదటి రోజునుంచే ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వానికి, బీజేపీకి మధ్య రహస్య బంధం ఉందనే ఆరోపణలు తీవ్రంగా ఉండేవి. అలాంటి ఆరోపణలు రాకుండా జాగ్రత్తగా ముందుకెళ్లేలా ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటికే జిల్లాల వారీ పర్యటనలతో క్షేత్రస్థాయి పరిస్థితులు అంచనా వేసుకున్న బీజేపీ చీఫ్.. పార్టీ అనుబంధ విభాగాలతోనూ సమావేశమై కీలక సూచనలు చేసారు. ఇక ఆగస్ట్ నుంచి ప్రజాక్షేత్రంలో ఉద్యమాలకు పిలుపునిచ్చారు. క్షేత్ర స్థాయిలో అడుగుపెట్టడానికి ముందుగానే పార్టీలో కీలక మార్పులను చేస్తున్నారు పురంధేశ్వరి. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర విభాగంలో అధ్యక్షులుతో నలుగురు జనరల్ సెక్రటరీలు, పదిమంది వైస్ ప్రెసిడెంట్లు, మరో పదిమంది సెక్రటరీలు, ఒక ట్రెజరర్ ఉంటారు.

## కాసులు కురిపిస్తున్న పచ్చ బంగారం

కడప, ఆగస్టు 2, పసుపు రైతుకు మంచి రోజులు వచ్చాయి. ధర రోజు రోజుకు పెరుగుతూపోతోంది. మూడేళ్లుగా సరైన రేటు లేక ఇబ్బందులు పడుతుండగా, ప్రస్తుత ధర ఊరటనిస్తున్నది. కొనుగోలు ప్రారంభంలో రూ.4600 ఉండగా, రెండు రోజులుగా బహిరంగ మార్కెట్‌లో క్వింటా ఫింగర్ పసుపు ధర రూ.10,025 పలుకుతోంది. దీంతో రైతుల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. జిల్లా వ్యాప్తంగా 2022-23 ఏడాదిలో పోరుమామిళ్ల, సిద్దవటం, ఖాజీపేట, మైదుకూరు, పెండ్లిమర్రి, జమ్మలమడుగు, దువ్వూరుతో పాటు పలు మండలాల పరిధిలో 4,122 మంది రైతులు 4783.500 ఎకరాల్లో పసుపు సాగు చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది ప్రభుత్వం పసుపుకు రూ.6,850 మద్దతు ధర పలికింది. మార్కెఫెడ్ ద్వారా కొనుగోలు చేసేందుకు జిల్లాలో ఆరు కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. గత నెల 2వ తేదీ నుంచి పసుపు కొనుగోళ్లు ప్రారంభమయ్యాయి. ప్రారంభంలో క్వింటా రూ.4 వేల నుంచి రూ.4,600లు ఉండేది. క్రమేణా పెరుగుతూ వచ్చింది. కొంత మంది రైతులు విక్రయించుకోగా, మరికొంత మంది ఇళ్లల్లో నిల్వ ఉంచుకున్నారు.ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో క్వింటాలు ఫింగర్ పసుపు ధర రూ.10,025 కాగా, బల్బ్ పసుపు (ఉంట కొమ్ము) రూ.10 వేలు పలుకుతున్నది. బహిరంగ మార్కెట్‌లో పసుపు తక్కువగా వస్తుండడంతో డిమాండ్ పెరిగింది. ఫలితంగా ఈ నెల 12 నుంచి ధరలు పెరుగుతూ వచ్చాయి. దీనిపై కొంతమంది రైతులు హర్షం వ్యక్తం చేస్తుండగా, ఇప్పటికే సరుకు అమ్ముకున్న వారు నిరుత్సాహం వ్యక్తం చేస్తున్నారని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి దస్తగిరి రెడ్డి అన్నారు.

## వర్షాలతో జలకళ

కర్నూలు, ఆగస్టు 2, వర్షాలకు కుందూనదికి జల కళ సంతరించుకుంది. ఖరీఫ్ ఆరంభం నుంచి సరైన వర్షాల్లేక నదిలో నీటి ప్రవాహం నిలిచి పోయింది. రాష్ట్ర వ్యాప్తంగా కురిసిన వర్షాలకు ఎగువ నుంచి వరద నీరు కుందూ నదికి చేరుతోంది. రెండు రోజులుగా నదిలో నీటి ప్రవాహం కొనసాగుతోంది. చాపాడుకు సమీపంలో ఉన్న పెద్ద బ్రిడ్జి వద్ద శనివారం నదిలో నాలుగు వేల క్యూసెక్కుల నీటి ప్రవాహం ఉన్నట్లు జలవరుల శాఖ అధికారులు తెలిపారు. ఇటీవల కాలంలో ఇంతటి వర్షం లేకపోవడం వల్ల నదిలో నీరు నిలిచి పోయింది. దీంతో పెన్నా తీర ప్రాంతాల్లో పసుపు, పత్తి, వేరుశనగ పంటల సాగుకు రైతులు సమాయత్తమవుతున్నారు.కేసీ కెనాల్ రైతుల్లోనూ సాగు నీటిపై ఆశలు చిగురిస్తున్నాయి. కర్నాటక, తెలంగాణ రాష్టాలతో పాటు రాష్ట్రంలో అల్పపీడనం ప్రభావం వల్ల భారీ వర్షాలు కురిశాయి. జలాశయాలకు వరద నీరు వచ్చి చేరుతోంది. కర్నాటక రాష్ట్రంలోని ఆల్మట్టి డ్యాం నుంచి జూరాల ప్రాజెక్టు నీరు విడుదల కావడంతో ఆక్కడ నుంచి శ్రీశైలం జలాశయంలోకి భారీ



స్థాయిలో వరద నీరు చేరుతోంది. దాదాపు 2.5 లక్షల క్యూసెక్కుల నీటి ప్రవాహం కొనసాగుతోంది.జలాశయం క్రమేణా పెరుగుతూ వస్తోంది. ఇదే నీటి ప్రవాహం కొనసాగుతే వారం రోజుల్లో డ్యామ్ పూర్తి స్థాయిలో నిండుతుందని అధికారులు భావిస్తున్నారు. ఆ తరువాత శ్రీశైలం జలాశయం నుంచి రాయలసీమ ప్రాంతానికి పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా నీరు విడుదల చేసేందుకు అవకాశం ఉంటుంది. ఈ మధ్య కాలంలో తగినంతగా వర్షాలు లేకపోవడంతో పంటల సాగుపై రైతుల్లో అలజడి నెలకొంది. వర్షాల రాకతో ఒక్కసారిగా వారిలో ఆనందం వెల్లివిరిస్తోంది.

# విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోతే సమ్మె చేస్తాం

## విద్యుత్ ఉద్యోగుల స్ట్రగుల్ కమిటీ డిమాండ్





కర్నూలు, ఆగష్టు 2 విభారె న్యూస్ :విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కొరకు స్ట్రగుల్ కమిటీ రాష్ట్ర సమితి పిలుపుమేరకు కర్నూల్ లో కార్మిక కర్షక భవన్ నుండి విద్యుత్ భవనం వరకు ప్రదర్శన చేసి ధర్నా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమనికి స్ట్రగుల్ కమిటీ జిల్లా నాయకులు నవీన్ కుమార్ శ్రీనివాసులు అధ్యక్షత వహించారు డిస్కం రాష్ట్ర అధ్యక్షులు సురేష్ గారు కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సత్యనారాయణ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ మునెప్ప సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గోపాల్ హాజరై ప్రసంగించారు ఎస్ మునియప్ప మాట్లాడుతూ విద్యుత్ రంగంలో గత 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయకుండగా వారి శ్రమను దోచుకుంటున్నారని విమర్శించారు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేస్తానని ఔట్సోర్సింగ్ కార్మికులను సమాన పనికి సమాన వేతనం అమలు చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని గుర్తు చేశారు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.గోపాల్ మాట్లాడుతూ చనిపోయిన జేఎల్ఎంఎస్ కుటుంబాలను కారుణ్య నియామకాలు చేయకుండా వారి కుటుంబాలు వీధిన పడుతున్నాయని తక్షణమే చనిపోయిన జే ఎల్ ఎం ఎస్ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు డిస్కంరాష్ట్ర అధ్యక్షులు సురేష్ మాట్లాడుతూ విద్యుత్తు ఉద్యోగులకు 45 శాతం ఫిట్మెంట్తో పి ఆర్ సి ని అమలు చేయాలని కాంట్రాక్టు కార్మికులకు ఈపీఎఫ్ నుండి జిపిఎఫ్ ఖాతాలు తెరవాలని వారు డిమాండ్ చేశారు, సత్యనారాయణ మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగులందరికి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని నగదు రహిత అపరిమిత ఆరోగ్య పాలసీ అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ న్యాయమైన సమస్యలు పరిష్కరించకపోతే స్ట్రగుల్ కమిటీ ఆధ్వర్యంలో సమ్మెకు సిద్ధం కార్మికులకు వారు నాయకులు పిలుపునిచ్చారు అలాగే 7 తేదీన తిరుపతిలో జరుగు విద్యుత్తు సౌధం దగ్గర జరిగే మహాధర్నను పెద్ద ఎత్తున కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు విద్యుత్ ఉద్యమాలకు పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని వారు పిలిపించారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర అధ్యక్ష కార్యదర్శులు జి చంద్రశేఖర్ బి వెంకటేష్ టి రామాంజనేయులు స్ట్రగుల్ కమిటీ నాయకులు రామకృష్ణ భాస్కరు హుస్సేన్ ప్రవీణ్ కుమార్ శ్రీనివాసులు రాఘవేంద్ర సునీత సుదానా గౌడ్ రహిమాను మల్లన్న ఆర్ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# రాయలసీమ ద్రోహి జగన్మోహన్ రెడ్డి..



**- వైసిపి ప్రభుత్వంలో అభివృద్ధి నిల్ - అరాచకాలు ఫుల్.**
**- మాజీ ఎమ్మెల్యే డా బి వి జయనాగేశ్వర రెడ్డి.**

ఎమ్మిగనూరు ఆగష్టు 02 విభారె న్యూస్.బుధవారము రోజు నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు,రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు డా బి వి జయనాగేశ్వర రెడ్డి స్థానిక ఎమ్మిగనూరు పట్టణంలోని తన స్వగృహంలో పత్రికా సమావేశం నిర్వహించి ప్రసంగిస్తూ ..... రాయలసీమ ద్రోహి జగన్మోహన్ రెడ్డి కాదా ? అని మండిపడ్డారు.వైసిపి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అభివృద్ధి మాత్రం సున్నా అరాచకాలు మాత్రం తారాస్థాయికి చేరాయి అని పేర్కొన్నారు.ఎమ్మిగనూరు వైసిపి శాసన సభ్యులు చెన్నకేశవ రెడ్డి ఎమ్మిగనూరు పట్టణంలోని కొద్దీ మాత్రం మిగిలిన అండర్ గ్రౌండ్ పనులను కేవలం 6 నెలల్లో పూర్తి చేస్తామని కౌన్సిల్ హాలులో విలేకరుల సాక్షిగా ఇచ్చిన మాట ఈరోజుకు నాలుగున్నర సంవత్సరాలు కావస్తున్నా ఏమైంది అని ప్రశ్నించారు. పట్టణంలోని వివిధ వార్డులలో రోడ్ల కోసం టిడిపి హయాంలో 14వ ఆర్థిక సంఘంలో జీ.వో. 229 ద్వారా మంజూరు చేసిన సుమారు 27 కోట్ల రూపాయల నిధులు ఎక్కడ అని ప్రశ్నించారు. కరువు ప్రాంతముగా పెరు గాంచిన కర్నూలు ప్రాంతాన్ని మరో కోనసీమ మాదిరి తయారు చేయాలి అనే ఉద్దేశ్యంతో సుమారు 1980 కోట్ల రూపాయలతో మంజూరు చేసిన ఆర్ డి ఎస్ ప్రాజెక్టు పనులు ఎక్కడ అని ప్రశ్నించారు. లక్షల మంది చేనేతలు రాష్ట్రంలో ఉంటే కేవలం 80 వేల మందికి మాత్రమే నేతన్న నేస్తం అందించి దాదాపు 6 వేల మంది చేనేతలు ఉంటే 1వ విడత 1900 మందికి,2వ విడత 1580 మందికి,3వ విడత 1380 మందికి మాత్రమే వర్తింపజేయడం ఏంటి అని ప్రశ్నించారు. పట్టణంలో గల ప్రభుత్వ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారాలకు వాడుకుంటున్నారని మండిపడ్డారు.పట్టణంలో తమ వైసిపి నాయకులు వ్యాపారం చేసుకోవచ్చు కానీ వేరే వారు హోటళ్లు తదితర వ్యాపారం చేసుకోవాలి అంటే ఎంఎల్ఏ చెన్నకేశవ రెడ్డి కి కప్పం కట్టాలా అని ప్రశ్నించారు. టిడిపి హయాంలో ఎమ్మిగనూరు ప్రాంత ప్రజలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి అని టెక్స్ టైల్స్ పార్కు కోసం 96 ఎకరాలు కేటాయిస్తే ఆ భూమిలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడం ఏంటి అని ప్రశ్నించారు. గతంలో ముస్లిం కమ్యూనిటీ ఇటీవల కాలంలో బిసి కమ్యూనిటీ బాలికలపై అఘాయిత్యాలు జరిగినా కూడా ఇక్కడి ప్రజా ప్రతినిధులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఇదేనా మహిళలకు ఇచ్చే గౌరవం అని ప్రశ్నించారు. వైసిపి ప్రభుత్వం ఏర్పడి నాలుగున్నర సంవత్సర కాలంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గాని, వారి మంత్రులు గాని, ఎమ్మెల్యే లు గాని మాట తప్పడం, మడమ తిప్పడం తప్ప చేసిన అభివృద్ధి మాత్రం శూన్యం అని ఎద్దేవా చేశారు.

## పారిశుధ్య పనుల పై నిర్లక్ష్యం వద్దు





నంద్యాల మా ప్రతినిధి ఆగష్టు 02 . విభారె న్యూస్ : స్థానిక పట్టణంలో బుధవారం నాడు నంద్యాల మున్సిపల్ కమిషనర్ రవి చంద్రా రెడ్డి హెల్త్ ఆఫీసర్ అంకిరెడ్డి. శానిటేషన్ సూపరైజర్ లక్ష్మినారాయణ. శివ ప్రసాద్ రెడ్డి తో కలసి స్థానిక నూనెపల్లె ఫ్లైవోవర్ బిడ్జ్ కింద పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణను డ్రైనేజీ క్లీనింగ్ పనులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పారిశుధ్య పనుల పై ఎక్కడ ఆలసత్వం ప్రదర్సించ వద్దని సిబ్బంది కి సూచించారు. శ్రీనివాస్ సెంటర్. గాంధీ చౌక్ లో ఉన్న మార్కెట్ ను పరిశీలించారు . ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ అంకిరెడ్డి. శానిటేషన్ సూపరైజర్ లక్ష్మినారాయణ. శివ ప్రసాద్ రెడ్డి. మున్సిపల్ సిబ్బంది . సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం 18,20,23 వార్డుల సచివాలయాలలో రికార్డులను పరిశీలించారు. స్పందన గ్రీవెన్స్ రిజిష్టర్ తనిఖీ చేసి సిబ్బంది కి తగిన సూచనలు చేశారు.

## ఆర్లబండ సహకార సంఘం అధ్యక్షులుగా నాడిగేని నరసింహులు

కోసిగి, ఆగస్టు 02 (విభారే న్యూస్) ఆర్లబండ సహకార సంఘం నూతన అధ్యక్షులుగా మండల సీనియర్ నాయకులు నాడిగేని నరసింహులు బాధ్యతలు చేపట్టిన అనంతరం మంత్రాలయం ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డిని వారి స్వగృహంనందు మర్యాదపూర్వకంగా కలిసి కోసిగి మండల నాయకుల సమక్షంలో శాలువా కప్పి గజమాలతో ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డిని నాడిగేని నరసింహులు సత్కరించారు ఈసందర్భంగా ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి మాట్లాడుతూ విధుల పట్ల అంకితభావంతో పనిచేస్తూ, రైతులకు అందుబాటులో ఉంటూ, సేవలందించాలని అర్లబండ సహకార సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన నాడిగేని నరసింహులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల నాయకులు ఎంపీపీ ఈరన్న, మాజీ జెడ్పిటిసి సభ్యురాలు మంగమ్మ, శ్రీనివాస్ రెడ్డి, మాణిక్యరాజు, ఆదినారాయణ శెట్టి, చెన్న బసవ ,చూడి బసిరెడ్డి, నాడిగేని నాగరాజు తో పాటు మరికొంత మంది నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు....



# 20వ వార్డులో 30 కుటుంబాలు సిపిఐ లో చేరిక



కర్నూలు, ఆగష్టు 2 విభారె న్యూస్ :కర్నూలు నగరంలోని 20వ వార్డులో రమ్య నగర్ కాలనీ ప్రజలు దాదాపుగా 30 కుటుంబాలు సిపిఐ పార్టీ సంబంధించిన మహిళా సమాఖ్య.సభ్యత్వాన్ని స్వీకరించడం జరిగినది ఈ మధ్యకాలంలో కమ్యూనిస్టు పార్టీలు చేస్తున్నటువంటి పోరాటాలకి ఆకర్షితులై మేము కూడా కమ్యూనిస్టు పార్టీలో చేరి పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం మా వంతు బాధ్యతగా కృషి చేస్తామని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నాయకులకు హామీ ఇవ్వడం జరిగినది ఈ సందర్భంగా నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగినది శాఖ కార్యదర్శిగా శేషమ్మ సహాయ కార్యదర్శిగా రమాదేవి కమిటీ మెంబర్స్ గా 9 మందిని ఎన్నుకోవడం జరిగినదిఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి నగర సహాయ కార్యదర్శి మహేష్ నగర కార్యవర్గ సభ్యులు కుమారు మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు మాజీ కార్పొరేటర్ ఎస్ గిడ్డమ్మ హాజరైనర్ ఈ సందర్భంగా నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ కర్నూల్ నగరనీ కి గ్రామీణ ప్రాంతాల నుంచి బ్రతుకుతెరువు కోసం వచ్చి ఇక్కడే పిల్లల చదువుల కోసం స్థిరపడిన వాళ్లకి సొంత ఇల్లు లేక బాడిగలు కట్టలేక కుటుంబాలు చాలా ఇబ్బందులకు గురవుతున్నాయని రోజు రోజుకు ప్రభుత్వాలు పెంచుతున్న నిత్యావసర వస్తువుల ధరలు కరెంటు బిల్లులు గ్యాస్ రేట్లు పేదోడికి భారంగా మారిన రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకునే దాఖలాలు లేవని కర్నూలు నగరంలో జగన్నాథ్ గట్టునందు దాదాపుగా 18800 కొన్ని నిర్మాణం పూర్తయి మరికొన్ని ఇండ్లు నిర్మాణం మధ్యలోనే ఆగిపోయి ఉన్నాయి దాదాపుగా ఈ ఇండ్ల నిర్మాణం 14 సంవత్సరాలు అవుతున్న ఇప్పటిదాకా నిర్మాణం పూర్తి కాకపోవడం రాష్ట్ర ప్రభుత్వానికి పేద ప్రజల పట్ల ఏ విధమైనటువంటి ప్రేమ ఉందో ఇదొక్క సమస్యనే నిదర్శనమని వారు అన్నారు కావున మీరు కమ్యూనిస్టు పార్టీలు చేసే పోరాటాలలో కలిసి రావాలని 2024 ఎన్నికల్లో పాలిస్తున్న ప్రభుత్వాలకు ప్రతిపక్ష పార్టీలకు తగిన బుద్ధి చెప్పే విధంగా ప్రజలు చైతన్యవంతమై 2024 లో జరిగే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని వారు అన్నారు.

## జెడ్పీపాఠశాలలో నిర్మాణంలో ఉన్న గదుల పరిశీలిస్తున్న మండల కన్వీనర్ రామోహన్ రెడ్డి



పెద్దకడబూరు ఆగష్టు 02: ( విభారె న్యూస్)పెద్దకడబూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాడు - నేడు కింద నిర్మిస్తున్న అదనపు గదులను వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, తహసీల్దార్ వీరేంద్ర గౌడ్, ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఎంఈఓ - 2 రామమూర్తి బుధవారం ఏఈ మల్లయ్యతో కలిసి పరిశీలించారు. నిర్మాణంలో నాణ్యత ఉండాలని సూచించారు. నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలను పాటించాలని ఆదేశించారు. ఇందులో ఆర్ఎస్ఐ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారి పై చర్యలు తప్పవు.

## జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి



నంద్యాల మా ప్రతినిధి ఆగష్టు 02 విభారె న్యూస్ :- రాంగ్ రూట్ లలో వెళ్ళవద్దు, ప్రమాదానికి గురి కావద్దు.మైనర్లకు మరియు లైసెన్స్ లేని వారికి వాహనాలు ఇస్తే సదరు వాహన యజమానుదారులకు శిక్షలు తప్పవు .వాహనదారులు తమ భద్రతకు పోలీసుల సూచనలు పాటిస్తూ గమ్యాలకు క్షేమంగా చేరాలని బుధవారం ఓ ప్రకటన లో జిల్లా ఎస్పీ శ్రీ కె.రఘువీర్ రెడ్డి అన్నారు . ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన చేసేలా చర్యలు చేపట్టాలని, జరిమానాల కంటే అవగాహన కల్పించడం ముఖ్యమని,జిల్లా పోలీసు యంత్రాంగం సమిష్టిగా కృషి చేసి రోడ్డు ప్రమాదాలను నియంత్రించాలని జిల్లా ఎస్పీ శ్రీ రఘువీర్ రెడ్డి తెలిపారు.జులై నెలలో జిల్లా వ్యాప్తంగా పోలీసులు చేపట్టిన స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారి పై పోలీసులు తీసుకున్న చర్యల వివరాలను విడుదల చేశారు . ఇందులో ప్రధానంగావాహనాలు నడిపేటప్పుడు డ్రైవింగ్ లైసెన్సులు లేని వారిపై 830 కేసులు. హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడిపిన చోదకులపై 2271 కేసులు, మైనర్ల పై 69 కేసులు. వన్ వే లో రాంగ్ రూట్ వెళ్ళిన వారిపై 12 కేసులు. మొబైల్ మాట్లాడుతూ వాహనం నడిపిన వారి పై 560 కేసులు.జంపింగ్ సిగ్నల్ 45 కేసులు. ఏలాంటి రికార్డులు పత్రాలు లేకుండా వాహనాలు నడిపిన వారి పై 1309కేసులు.సీటు బెల్టు ధరించకుండా వెళ్తున్న కార్లు , జీపులు , తదితర వాహన చోదకుల పై 158 కేసులు.అతి వేగంతో వెళ్లి న వాహనాల పై 85 కేసులు. ఓవర్ లోడ్ తో వెళ్ళిన వాహనాల పై మోటారు వాహనాల చట్టం కింద 44 కేసులు. ట్రిబుల్ రైడింగ్ పై 1774 మంది కేసులు. రాంగ్ పార్కింగ్ చేసిన ద్విచక్రవాహానాల పై 2965 కేసులు.రాంగ్ పార్కింగ్ చేసిన త్రీ వీలర్ మరియు ఫోర్ వీలర్ వాహానాల పై 1516 కేసులు.డ్రంకెన్ డ డ్రైవింగ్ పై 404 కేసులు. మొత్తం 4 లక్షల 86 వేల 814 ఈ చలనాలు పెండింగ్ లో ఉన్నాయని గత నెలలో 1011 ఈ చలనాలను (రూ.2 లక్ష 66 వేల 885 రూపాయలను) రికవరీ చేశామన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాలు జరిగినా , రహదారులపై ఇబ్బందికరంగా వాహనాలు నిలిపినా వెంటనే డయల్ 100 కు సమాచారం చేరవేయాలని తెలిపారు.

## ప్రతి పంచాయతీలో మొక్కలు నాటాలి యంపిడిఓ శ్రీనివాసరావు





పెద్ద కడబూరు ఆగష్టు 02 : ( విభారె న్యూస్) పెద్దకడబూరు మండలంలో వివిధ గ్రామాలలో ఉన్న ప్రతి పంచాయతీలోని ప్రభుత్వ భవనాలలో మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ శ్రీనివాసరావు పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీడీఓ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులకు సమావేశం నిర్వహించారు. నా భూమి నా దేశం కార్యక్రమంలో భాగంగా ప్రతి పంచాయతీలో ఉన్న ప్రభుత్వ భవనాల వద్ద 75 మొక్కలు నాటి సంరక్షించాలన్నారు.

# మహా పాదయాత్రకు బయలుదేరిన సిపిఎం నాయకులు



కోసిగి, ఆగస్టు 02 (విభారే న్యూస్) మండల కేంద్రమైన కోసిగి నుండి సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహా పాదయాత్రకు బుధవారం సిపిఎం కోసిగి మండల కన్వినింగ్ కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం నాయకులు,కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాదయాత్రకు బయలుదేరారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కన్వీనర్ రాముడు మాట్లాడుతూ పులికనుమ ప్రాజెక్టు నుండి కోసిగి మరియు చుట్టుపక్కల గ్రామాలకు సాగు తాగునీరు అందించాలని, ఆర్డీఎస్ కుడికాలువ నిర్మాణం పూర్తిచేస్తే మండలంలోని అన్ని గ్రామాలకు తాగునీరు అందించాలన్నారు. మండలంలో వలసలు నివారించి వలస కూలీలకు స్థానికంగా పనులు కల్పించాలని, మండలంలో అన్ని గ్రామాలకు రక్షిత మంచినీటి సౌకర్యం కల్పించాలని, మండలంలో నెలకొన్న అనేక సమస్యలను పరిష్కరించాలని, అదేవిధంగా జిల్లా సమగ్ర అభివృద్ధికై పదివేల కోట్ల నిధులు కేటాయించాలని కోరుతూ బుధవారం నుండి ఈనెల 7వ తేదీ వరకు జరుగుతున్న మహా పాదయాత్రను జిల్లాలోని ప్రజలు రైతులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. పాదయాత్రలో మండల కన్వీనర్ రాముడు సిపిఎం మండల నాయకులు వీరేశ్, రామకోటి హనుమంతు, కడదొడ్డి నాగేంద్ర ,హనుమంతు,సాతనూరు నజీర్, కెవిపిఎస్, సిఐటియు,రైతు సంఘం నాయకులు ప్రజలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190